

13న ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐలలో శిక్షణ పొందుతున్న చివరి ఏడాది విద్యార్థుల కోసం ఈ నెల 13న రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటిఐలో ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ ఎల్ఆర్ఆర్.కృష్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆదేశాల మేరకు ఈ ఎంపికలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి, వికాస, ఎపిఎస్ఎస్‌డిసి, టాటా స్ట్రీవ్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో వివిధ కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. ఎంపికైన వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు జిరాక్సులు, రెజ్యూమ్‌లతో ఈ నెల 13వ తేది ఉదయం 9 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

పవన్‌కు డిప్యూటీ సీఎం.?

మంత్రి పదవులపై సర్వత్రా ఆశక్తి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పిఠాపురం నుంచి గెలుపొందిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు డిప్యూటీ సిఎం పదవి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈనెల 11న మంగళవారం అమరావతిలో టిడిపి, జనసేన, బిజెపి శాసన సభాపక్ష సమావేశం జరగనుంది. రాష్ట్రంలోని కూటమి ఎంఎల్‌ఎలు అంతా ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఆరోజు సమావేశంలోనే మంత్రి పదవులను చంద్రబాబు ప్రకటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో మంత్రి పదవులు ఎవరిని వరించోనే అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పదవులు కేటాయింపు జరగనున్న నేపథ్యంలో జిల్లాకు మూడు లేదా నాలుగు పదవులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పిఠాపురం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్థాయికి తగ్గట్టుగా డిప్యూటీ సీఎం పదవి దాదాపుగా ఖాయమైనట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకరం చేసిన రోజునే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు సమాచారం. ఈ మేరకు ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అనధికార సమాచారం.

రాష్ట్రంలోనే పెద్ద జిల్లా అయిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 21 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. 14 టిడిపి, 6 జనసేన, ఒకటి బిజెపి గెలుపొందింది. అన్ని వర్గాల ప్రజలు కూటమిని ఆదరించారు. ఈ నేపథ్యంలో సామాజిక తరగతులను పరిగణలోకి తీసుకుని చంద్రబాబు పదవులు కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ వైసిపి పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పినట్లుగా చెప్పుకొచ్చారు. కూటమి అధికారంలోకొస్తే శాంతిభద్రతలకు ప్రాధాన్యతను ఇస్తామని జిల్లాలో జరిగిన పలు సభల్లో ప్రసంగించారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, పంచాయితీల నిధులను కైకర్యం చేసిందని విమర్శలు గుప్పించారు.



పవన్‌కళ్యాణ్



గోరంట్ల బుచ్చియ్యచౌదరి



జ్యోతుల నెహ్రూ

ఈ నేపథ్యంలో హెూంశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు పవన్‌కళ్యాణ్‌కి ఇచ్చే అవకాశం ఉందంటూ జనసేన శ్రేణులు భావిస్తున్నాయి. అయితే అధికారిక ప్రకటన విడుదల అయితేనే గాని స్పష్టత వచ్చే అవకాశం లేదు.

సీనియర్ కోటాలో...

కమ్మ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏడోసారి ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన రాజమండ్రి రూరల్ స్థానం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. సీనియర్ల జాబితాలో ఆయన మంత్రి పదవిని ఆశిస్తున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆయన కొనసాగుతున్నారు. ఇప్పటి వరకూ పదిసార్లు పోటీ చేసిన ఆయన ఏడు సార్లు గెలుపొంది జిల్లాలోనే సీనియర్ నేతగా ఉన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన యనమల రామకృష్ణుడు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా ఉన్నారు. సీనియర్ నేతగా అనుభవం ఉన్న వ్యక్తిగా యనమల పార్టీలో కీలక భూమికను పోషిస్తున్నారు. ఆయనకూ మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఆయన టిడిపి ప్రభుత్వాల్లో పలు కీలక పదవులను చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు అమాత్యపదవి ఖాయంగా కనిపిస్తోంది. ఎరోవైపు కాపు కోటా నుంచి మంత్రి పదవి కోసం జ్యోతుల నెహ్రూ, చినరాజప్ప తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మెట్ట ప్రాంతానికి చెందిన జ్యోతుల నెహ్రూ సీనియర్ నేతగా ఉన్నారు. గతంలో రెండు పర్యాయాలు ఎంఎల్‌ఎగా పనిచేశారు. ఇప్పుడు నాలుగో సారి విజయం సాధించారు. టిడిపి ద్వారానే రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తొలిసారిగా 1994లో, 1999లో రెండో సారి జగ్గంపేట నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఓటమి అనంతరం చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంలో చేరి 2009లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2013లో వైసిపిలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వైసిపి పార్టీ నుంచి పోటీ చేసి మూడో సారి విజయం సాధించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా పని చేశారు. 2016లో వైసిపిఇక రాజీనామా చేసి తిరిగి టీడీపీలోకి చేరారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేసి విజయం సాధించారు. సీనియర్ నేతగా తనకే మంత్రి పదవి దక్కుతుందని ధీమాతో నెహ్రూ ఉన్నారు. అలాగే గత టిడిపి హయాంలో హెూం మంత్రిగా పనిచేసిన చిన్నరాజప్పకు కూడా దాదాపుగా మంత్రి బెర్తు ఖాయమైందనే ప్రచారం ఆయన అనుచరులు చేస్తున్నారు. పెద్దాపురం నుంచి ఆయన హ్యాట్రిక్ విజయాలు సాధించారు. అలాగే కోనసీమ ప్రాంతానికి చెందిన బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు కూడా ఎప్పటి నుంచో టిడిపిని అంటిపెట్టుకునే ఉన్నారు. బండారు నాలుగోసారి విజయకేతనం ఎగురవేశారు.



ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకుందాం...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఉపాధ్యాయులంతా ఉద్యమస్ఫూర్తితో కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం సోమవారం రాజమండ్రి ఎల్ఐసి యూనియన్ భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ అధ్యక్షతన

జరిగిన సమావేశంలో అరుణకుమారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం అసంబద్ధమైన విధానాలతో ప్రభుత్వ విద్యావ్యవస్థను తీవ్రంగా బలహీనపరిచిందన్నారు. మారిన పాఠ్యపుస్తకాల సిలబస్‌పై ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. పదో తరగతి పరీక్షలు సందర్భంగా యుటిఎఫ్ తయారుచేసిన మెటీరియల్ విద్యార్థులకు బాగా ఉపయోగపడిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ వ్యతిరేక ధోరణులు అవలంబించిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని ఈసారి జరిగిన ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఉద్యమాల వల్లే ఫలితాలు సాధించుకోగలుగుతామని, ఉపాధ్యాయుల ఐక్యతతో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో కొన్ని సంఘాల నేతలు దొడ్డిదారిన అక్రమ బదిలీలు చేయించుకుని కౌన్సిలింగ్ విధానాన్ని భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. యుటిఎఫ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ విద్యను ప్రైవేట్ పరం చేయడానికి, ఆర్థిక భారాన్ని తప్పించుకోవడానికి ప్రభుత్వాలు చూస్తూ ఉంటాయని అలాంటి చర్యలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్చి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగే యుటిఎస్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రిలో యుటిఎఫ్ భవన నిర్మాణం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యక్షులు విజయ గౌరీ, రాంబాబు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వానికి కూడా ఉపాధ్యాయ, పాఠశాలలో నెలకొన్న సమస్యలు నివేదించాలని పేర్కొన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కోశాధికారి, సంక్షేమ పథకం జిల్లా నిర్వాహకులు కెవిఎస్.ప్రకాష్ తదితరులు మాట్లాడారు. తొలుత ఉపాధ్యా ఉద్యమ నిర్మాత అమరజీవి దాచూరి రామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరుడు, ఎం.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు అభినందన

ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను యుటిఎఫ్ జిల్లా శాఖ సత్కరించింది. జిల్లా స్థాయిలో 591 మార్కులు సాధించిన బొమ్మూరు జిపిఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.తేజస్విని, 589 మార్కుల సాధించిన పందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కానూరి దివ్యశ్రీలకు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు. అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.

అంబేద్కర్‌ను అవమానించిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం ఎర్రపోతవరంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన. దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి జువ్వల రాంబాబు, దళిత నాయకులు దువ్వాడ రాజా డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయ కక్షలతో అంబేద్కర్‌ను అవమానించడం మూర్ఖత్వమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని ఆయా పార్టీలు బహిష్కరించాలన్నారు.



నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - నల్లజర్ల

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా సాధారణ సుఖ ప్రసవాలు జరిగే అవకాశాలంటాయని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ అన్నారు. సోమవారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి పరిధిలోని పలు గ్రామాలకు చెందిన గర్భిణులను పరీక్షించి వారికి తగిన సలహాలు సూచనలనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లితో పాటూ కడుపులోని బిడ్డకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షలన్నీ ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా చేస్తారన్నారు. ప్రధానంగా ప్రసవ సమయం దగ్గర పడుతున్నప్పుడు ఎక్కువగా శాఖహారం భుజించాలన్నారు. హారంలో ఆకుకూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. శరీరానికి తగినంత వ్యాయామం, విశ్రాంతి అవసరమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ మంది గర్భిణుల్లో రక్తహీనత కనిపిస్తుందని, అందుకుగాను అవసరమైన ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలొచ్చినా వెంటనే ఆశాలు, ఎఎన్ఎంలను సంప్రదించి తగిన వైద్య సాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ పలివెల ప్రసాదరావు, సూపర్ వైజర్లు రాధాకుమారి, అన్నమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

సొమ్ములు చెల్లించాలని ఫోటో, వీడియో గ్రాఫర్ల ధర్నా

ప్రజాశక్తి - గోపాలపురం

ఎన్నికల విధుల్లో పనిచేసిన ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు రావాల్సిన సొమ్ములు తక్షణమే చెల్లించాలని, లేకుంటే న్యాయపోరాటం చేస్తామని నియోజకవర్గంలోని ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు యూనియన్ నాయకులు హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నియోజవర్గంలోని నాలుగు మండలాల్లో ఎన్నికల విధుల్లో పనిచేసిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు నిరసన తెలిపారు. నియోజకవర్గ ఫోటోగ్రాఫర్ల యూనియన్ ప్రెసిడెంట్ సిర్రా సూర్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజవర్గంలోని నాలుగు మండలాల్లో పనిచేసిన ఫోటోగ్రాఫర్లకు రావాల్సిన సొమ్ములు నేటికీ చెల్లించలేదన్నారు. నియోజకవర్గంలో సుమారు 25 మంది 59 రోజులు పని చేశామని తెలిపారు. అందుకు సంబంధించి సుమారు రూ.26 లక్షలు రావాల్సి ఉందన్నారు. అందులో రూ.6.73 లక్షలు మాత్రమే చెల్లించారన్నారు. ఇంకా రూ.20 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి 27 రోజులైనా నేటికీ సొమ్ములు చెల్లించడం లేదని ఆవేదన చెందారు. గోపాలపురం తహశీల్దార్‌కు విన్నవించినా పటించుకోవట్లేదని వాపోయారు. రెండు సార్లు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. వారు దష్టికి మా సమస్యలు తీసుకువెళ్లామని వారు తెలిపారు. గోపాలపురం తహశీల్దార్ కార్యాలయంలో సొమ్ములు తీసుకోవాలని కలెక్టర్ చెప్పడంతో నేరుగా తహశీల్దార్‌ను కలిశామన్నారు. అయితే వర్క్ ఆర్డర్ కలెక్టరేట్ నుంచి వచ్చింది కాబట్టి అక్కడే సొమ్ములు తీసుకోవాలని తహశీల్దార్ అంటున్నారన్నారు. దీంతో తహశీల్దార్, కలెక్టరేట్‌ల చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కనీసం సరైన సమాధానం చెప్పడం లేదని తెలిపారు. ఎన్నికల విధుల్లో వీడియో, ఫోటోలు తీసేందుకు కెమెరాలు ఇతర సామగ్రిని అద్దెకు తెచ్చుకున్నామని, అద్దె డబ్బుల కోసం యజమనాలు తమపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఇంటి పోషణ, పిల్లల చదువులు కోసం ఈ డబ్బుపైనే ఆధారపడ్డామన్నారు. తక్షణమే తమ సొమ్ములు చెల్లించాలిని, లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ లేకపోవడంతో సిబ్బందికి అందించారు. ఈ ఎన్నికల విధుల్లో పనిచేసిన ఫోటోగ్రాఫర్లు, యూనియన్ నాయకులు గోపాలపురం యూనియన్ ప్రెసిడెంట్ ఏనుగుల బాలకృష్ణ, గూడూరి సుబ్రహ్మణ్యం, కుర్రేటి రామకృష్ణ, డి.శ్రీనివాసరావు, ఎం.వినయ్, ఎ.మహేష్, మణికంఠచారి, పి.పవన్, కె.రమేష్ పూర్ణ, జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున ఫోటో, వీడియో గ్రాఫర్లు



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమల విద్యాసంస్థల అధినేత తిరుమలరావు

జోసా - 2024కు అపూర్వ స్పందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం, కాతేరులోని తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన జోసా 2024 అవేర్నెస్ ప్రోగ్రామ్‌కు అపూర్వ స్పందన లభించింది. సుమారు 4వేల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి, బిట్స్ లాంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీలలో సుమారు 600 మంది సీట్లు సాధిస్తారని తెలిపారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి సీటు వస్తుందన్నారు. జోసా కౌన్సెలింగ్‌లో ఎలా ఆప్షన్స్ పెట్టుకోవాలి, ఎలా పెట్టుకుంటే ఏ బ్రాంచ్‌లో సీట్లు వస్తాయనే దానిపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి, ఆదికవి నన్నయ యూనివర్శిటీ ప్రొఫెసర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - నిడదవోలు

ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై చనిపోయిన రావిమెట్లకు చెందిన జనసైనికుడు రెల్లి హరీష్ కుటుంబాన్ని జనసేన నాయకులు సోమవారం పరామర్శించారు. జనసేన పార్టీ తరపున రూ.1.03 లక్షల చెక్కును జనసేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అందించారు. వారు మాట్లాడుతూ కేవలం పదవులు అనుభవించడమే కాకుండా పార్టీలో ఉన్న కింది స్థాయి కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా తాము అండగా ఉంటా మన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ పుష్పవతి, ప్రధాన కార్యదర్శి తూరుగోపు సాగర్, గంటా శ్రీను, మోహన్, కాటం రాంబాబు, గ్రంధి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ గోరంట్లను కలిసిన సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం గ్రామ, వార్డు సచివాలయ యూనియన్ నాయకులు, సిబ్బంది రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరిని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం కడియం నుంచి బయలుదేరిన సిబ్బంది గోరంట్లను ఆయన స్వగృహంలో కలిసి మొక్కను అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పనితీరు బాగుందన్నారు. కొత్త ప్రభుత్వంలో కూడా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి కాశీ విశ్వనాథ్, కడియం మండల అధ్యక్షులు కె.సూర్యశ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ 'ముప్పిడి'ని కలిసిన ఎంపిడిఒ


ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావును సోమవారం చాగల్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎన్.బుజ్జి, మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అందరి అభివృద్ధే ధ్యేయంగా ఉండాలి : సత్యం

నల్లజర్ల : సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతే నూతన ప్రభుత్వ ధ్యేయంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో ఉండాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఐవి.సత్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల, మండల సమావేశం నల్లజర్ల ఉన్నత పాఠశాలలో సోమవారం ఆ సంఘం అధ్యక్షులు ఐవి.సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగులు, పెన్షనర్లు, తీవ్ర మోనోవేదనకు గురయ్యారన్నారు. ఆర్థికంగా కూడా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం దశలవారీగా తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టి, సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు ఎస్ఎం.ఆలీసాహెబ్, ఇ.ప్రసాద్. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ప్రభుదాసు. అప్పారావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గాయిత్రిలో ఒత్తిడి లేని విద్య



వివివిఎస్ఎన్.మూర్తి
కరస్పాండెంట్, మేనేజింగ్ డైరెక్టర్

ప్రజాశక్తి - రాజానగరం

లక్ష్యం ఏదైనా... గమ్యం ఏదైనా మెరిట్ స్టూడెంట్‌కైనా, సాధారణ విద్యార్థులకైనా ఒత్తిడి లేని ఆధునిక విద్యనందించే సంస్థలు ఒక్క గాయిత్రి విద్యా సంస్థలేనని మేనేజింగ్ డైరెక్టర్ వీరవెంకట సత్యనారాయణ మూర్తి వీరోతి అన్నారు. విద్యాసంస్థ ఏర్పాటు, ఆవశ్యక్త, సాధించిన విజయాలు తదితర అంశాలపై ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రాజానగరం మండలం కానవరం గ్రామంలో 2014లో 60 మంది విద్యార్థులతో సంస్థను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 2వేల మంది విద్యార్థులతో తమ విద్యాసంస్థ నడుస్తుందన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా బాధ్యతగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీసేలా తరగతిగదిలో విద్యాబోధన సాగినప్పుడు ఒత్తిడనే పదం వారికి దూరమవుతుందని చెప్పారు. ఒత్తిడిలేని విద్యే నేటి విద్యార్థుల విజయానికి సోపానమన్నారు. ఈ అంశానికి ప్రాధాన్యతనిస్తూ విద్యారంగంలో ఒక నూతన ఒరవడికి తమ స్కూల్ శ్రీకారం చుట్టిందన్నారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకూ ప్రతి తరగతిలోనూ పరిమిత సంఖ్యలో విద్యార్థులకు బోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థుల సంఖ్య పరిమితమైనప్పుడు విద్యాబోధన మెరుగ్గా ఉంటుందని వెల్లడించారు.



గాయిత్రి విద్యాసంస్థల భవనం




సాంస్కృతిక ఉత్సవాల్లో గాయిత్రి విద్యార్థులు

స్కూల్ ప్రత్యేకతలు

- అహ్లాదకరమైన వాతావరణంలో కేజీ సెక్షన్లకు కంటికి ఇంపైన రంగులతో థీమ్ బేస్ట్ క్లాస్‌రూమ్‌లు
- స్కూలంటే ఆసక్తి కలిగించే వాతావరణం, ప్లే ఐటమ్స్ నిర్వహణ. పరిశుభ్రమైన బాత్రూమ్‌లు. కలర్స్ డేల నిర్వహణ.
- కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్‌మెంట్‌నకు ఇంగ్లీషు క్లబ్ ప్రోగ్రామ్, భాషా ఉచ్ఛరణపై కోచింగ్
- స్ట్రెస్ ఫ్రీ లెర్నింగ్‌లో భాగంగా కథలు, నాట్యం, యోగా వంటి వాటిలో ప్రత్యేక శిక్షణ
- ఎల్ఎమ్‌డి ప్రొజెక్టర్ ద్వారా కీలకాంశాల బోధన. రిపిటేషన్ బట్టీ విధానం కాకుండా విజన్ ఎడ్యుకేషన్
- సబ్జెక్టులపై అవగాహనకు స్పెషల్ ఫండమెంట్ ప్రోగ్రామ్. ప్రతి నెలా తల్లిదండ్రులతో సమావేశం.



ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నూతన విద్యావిధానాల మేరకు తరగతి గదిలో విద్యార్థుల సంఖ్యను పరిమితం చేశాం. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణే లక్ష్యంగా బోధన సాగుతుంది. కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధికి భాషా ఉచ్ఛారణ కోచింగ్, ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడేలా ప్రతిరోజూ 30 నిమిషాలు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ ఇస్తున్నాం. తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. క్రీడా, కళా, సాంస్కృతిక అంశాల్లో రాణింపునకు అవసరమైన శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా అతి సాధారణమైన ఫీజులతో చక్కని ప్రమాణాలు కలిగిన విద్యను అందిస్తున్నాం. ప్రణాళికబద్ధమైన టైం టేబుల్, ప్రింటెడ్ మెటీరియల్, పక్కా హోం వర్కు, షెడ్యూల్ మేరకే పుస్తకాల భారం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

- దేవీబంగారం వీరోతి, ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్

నేరాలు ఘోరాలు

బైక్‌ను ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలో వెంగాయమ్మపురం గ్రామ మధ్యలో ఆర్‌టిసి బస్సు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు. గోకవరం గ్రామానికి చెందిన మందపాటి మణిరత్నం (30) గోకవరం నుంచి జగ్గంపేట దూళ్ళ సంత చేసుకుని తిరిగి గోకవరం వెళుండగా మండలంలోని వెంగాయమ్మాపురం వచ్చేసరికి అటుగా గోకవరం నుంచి జగ్గంపేట వస్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మణిరత్నం తీవ్రగాయల తగలడంతో మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై మృతుడు భార్య సూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గోదావరిలో జారిపడి ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - యానాం

ప్రమాదవశాత్తు గోదావరిలో కాలు జారి ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన యానాంలో జరిగింది. స్థానిక గాజుల వారి వీధికి చెందిన వాసిరెడ్డి మధుసూదనరావు(వాసు) ఆదివారం సాయంత్రం శివం బాత్ వద్ద స్నానానికి దిగి ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగాడని పోలీసులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నానికి నీట మునిగిన ప్రదేశంలోనే మృతదేహం లభ్యమైందని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. ఈయన కెఎన్ జిజి హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కోటిపల్లి గోదావరిలో రేవు వద్ద గుర్తు తెలియని మతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీనిపై సోమవారం విఆర్‌ఒకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన విఆర్‌ఒ కష్ణ సాయి దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసుగల వ్యక్తి, వైట్ షర్ట్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విఆర్‌ఒ పేర్కొన్నారు. అయితే మతదేహం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా కనిపించపోయి ఉంటే వెంటనే కె.గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. ప్రస్తుతం మతదేహం గోదావరి లోనే ఉంది మూడు రోజుల అనంతరం సమీప బంధువులు ఎవరూ రాకుంటే పోస్టుమార్టమ్‌కు తరలిస్తారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోకవరానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకవరం అరవపేట కాలనీకి చెందిన మందపాటి మణిరత్నం(33) ద్విచక్ర వాహనంపై జగ్గంపేట నుంచి గోకవరం వస్తున్నాడు. జగ్గంపేట మండలం వెంగాయమ్మపురం వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న లారీని తప్పించబోయి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మణిరత్నం అక్కడికక్కడే మతి చెందాడు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఎన్‌టిఆర్ ఆర్ విగ్రహం వద్ద సోమవారం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గండేపల్లి నందమూరి యువసేన యూత్ ఆధ్వర్యంలో భారీ బాణాసంచా పేలుళ్ల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమాటి కాశీ, ఇప్పర్ల బాబి, వెంపాటి రాజు, సుంకవల్లి రమేష్, ఇప్పర్ల సురేష్, చాగంటి సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఎన్‌జిటి ఆదేశాల అమలుకు చర్యలు

కాకినాడ : ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. సోమవారం ఆయన నగరంలో విస్తతంగా పర్యటించి వివిధ పనులను పర్యవేక్షించారు. సాలిడ్‌వేస్ట్, లిక్విడ్ వేస్ట్, డంపింగ్ యార్డులను సందర్శించారు. నగరంలో సేకరించిన చెత్తను తరలించే గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. వర్షాలు సమీపిస్తున్న తరుణంలో అక్కడ ఎదురయ్యే ఇబ్బందులపై చర్చించి అధికారులకు సూచనలు ఇచ్చారు. వాహనాలు సులభంగా లోపలకు వెళ్ళేలా తీసుకోవలసిన చర్యలుపై ఆదేశాలు ఇచ్చారు. అనంతరం వెహికల్ యార్డును కూడా సందర్శించారు. లెగసీ వేస్ట్ ప్రోసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు మందకోడిగా సాగడంపై ఆరా తీసి పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త నిర్వహణ విషయంలో మరిన్ని ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పర్యటనలో ఇఇ మాధవి, డిఇ లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సత్యప్రభను కలిసిన అధికారులు

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రత్తిపాడు నియోజకవర్గ ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభను పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఈశ్వర రావు, తన సిబ్బందితో కలిసి అభినందనలు తెలి పారు. అలాగే ఉపాధి హామీ సిబ్బంది ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ గోపీనాథ్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ బాలకృష్ణ, పలు గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

చింతల రాముకు ఘన నివాళి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామ పంచాయతీ 13వ వార్డు సభ్యుడు, టిడిపి నేత చింతల రాము మృతికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో రాము సంతాప సభను నిర్వహించారు. ఆయన పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం వార్తలు



ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న రీసోర్స్‌పర్సన్

సిబిఎస్‌ఇపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - యానాం

విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేసే లక్ష్యంతో ఉపాధ్యాయులకు సిబిఎస్‌ఇపై శిక్షణ ఇచ్చారు. యానాం విద్యాశాఖ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షా అభియాన్ అధ్వర్యంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, ప్రాంతీయ విద్యాశాఖా ధికారి పంపన లక్ష్మణ ప్రవీన్, సర్వశిక్షాభియాన్ ఎడిసిసి కమిడి ప్రభాకరరావు ఈ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ వివిధ అంశాలలో బోధనా పద్ధతులలో రాబోయో కాలంలో వచ్చే అదునూతన అంశాలలో పూర్తిస్థాయిలో సన్నద్ధం కావలసిన అవసరం ఉపాధ్యాయులకు ఉందన్నారు. అనంతరం వార్షిక ప్రణాళికలపై చర్చించారు. పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా గ్లోబల్ పబ్లిషర్ మాక్ మిలన్ ఎడ్యుకేషన్ ఇండియా సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా ఎలిజెబెత్, బాలసుబ్రహ్మణ్యం, మాక్ మిలన్ ఎడ్యుకేషన్ మేనేజర్ విద్య కిషోర్ పాల్గొన్నారు.

ఫైనల్స్‌కు అంబేద్కర్, నాగా లెవెన్స్ జట్లు

ప్రజాశక్తి - యానాం

యానాం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీచేమ్ క్రికెట్ టోర్నమెంట్ - 2024 ఫైనల్‌కు అంబేద్కర్ లెవెన్స్, నాగా లెవెన్స్ జట్లు చేరాయి. పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ సహకారంతో మే నెల నుంచి స్థానిక మెట్టకూరు హైస్కూల్ గ్రౌండ్లో జరుగుతున్న టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో అంబేద్కర్ లెవెన్స్, నాగా లెవెన్స్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం నిర్వహించే మ్యాచ్‌లో కెవిఆర్, అగ్ని లయన్స్ జట్లు మూడో స్థానానికి పోటీ పడతాయని నిర్వహకులు పి.సుమన్‌బాబు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌ను జూన్ 12న మధ్యాహ్నం 1 గంటకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం



విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు క్రీడల్లోనూ వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు సూచించారు. స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. స్కూల్ డైరెక్టర్ సిహెచ్. విజయ్ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ పెద్దాపురం శ్రీ ప్రకాష్ స్కూల్లో అంతర్జాతీయ స్థాయిలో టేబుల్ టెన్నిస్ అకాడమీ నిర్మించడం వల్ల ఈ ప్రాంతంలో టేబుల్ టెన్నిస్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగిందన్నారు. కాకినాడ కేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ కె మోహన్ బాబు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరగటంతో రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఎంతోమంది విద్యార్థులు విశేష ప్రతిభతో రాణిస్తారన్నారు. స్కూల్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ క్రీడాకారులు నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ చైతన్యవం తంగా ఉండాలన్నారు. అనంతరం హైదరాబాదులో సీని యర్ విభాగంలో జరిగిన టెన్నిస్ పోటీల్లో ఫెడరేషన్ కప్పు సాధించి పెద్దాపురం పట్టణాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన మున్సిపల్ ఒమాజీ ఛైర్మన్ రాజాసూరిబాబురాజును ఘనంగా సన్మానించారు.

బకాయి జీతాలు తక్షణమే విడుదల చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ



ఆందోళన చేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్స్

గత 2 నెలల బకాయి జీతాలను తక్షణమే విడుదల చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ క్లాప్ వాహన డ్రైవర్స్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నగర పాలక సంస్థలోని ఎంహెచ్ఒ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, డ్రైవర్స్ యూనియన్ కోశాధికారి ఇస్మాయిల్ మాట్లాడుతూ 2022 నుంచి క్లాప్ వాహన డ్రైవర్స్‌కు ఏనాడూ సకాలంలో జీతాలు అందలేదన్నారు. ఇటీవల జీతాలు గురించి అధికారులకు విన్నవించామన్నారు. కాంట్రాక్టు నిర్వహిస్తున్న స్వయంభూ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం కూడా జీతాలు విడుదల విషయంలో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి జీతాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంతోష్, విక్టర్, దుర్గాప్రసాద్, రాజేష్, భద్ర, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికలాంగులకు చేయూత

ప్రజాశక్తి - ఏలేశ్వరం



నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

స్థానిక క్వారీపేటలోని 20 మంది దివ్యాంగులకు సురక్ష జిల్లా వికలాంగుల వయోవృద్ధుల సేవాశ్రమం జిల్లా అధ్యక్షురాలు అంబటి రాజకుమారి నిత్యవసర వస్తువుల కిట్లులను అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాజకుమారి మాట్లాడుతూ దివ్యాంగులు పెన్షన్ నెలకు రూ.6000 ఇస్తామన్న కొత్త ప్రభుత్వం హామీను వెంటనే అమలు చేయాలని కోరారు. దివ్యాంగులు మనో నిబ్బరం కోల్పోకుండా సమాజంలో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. తమ సంస్థ ద్వారా ప్రతినెల 20 మంది దివ్యాంగులకు నిత్యవసర వస్తువుల కిట్లను అందజేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలోని ప్రతి దివ్యాంగులు విధిగా సభ్యత్వం చెల్లించడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి జి.గణపతి, ఎపి వర్కింగ్ ప్రెసిడెంట్ బి యేసు, బి.శ్రీను, ఎం.సత్యం, కె.గోవింద్, దివ్యాంగులు పాల్గొన్నారు.

బాలుడి మృతిపై విచారణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడలో ఉన్న శాంతి హాస్పిటల్ డాక్టర్ గోపాలకృష్ణ చేసిన వైద్యం వికటించి బాలుడి మృతి చెందిన సంఘటనపై పిహెచ్‌సి వైద్యురాలు చోడిశెట్టి సుష్మ విచారణ చేపట్టారు. కోనపాపపేటకు చెందిన సూరాడ ప్రదీప్ (14) వైద్యం వికటించి మృతి చెందిన విషయాన్ని 'ప్రజాశక్తి' ఇటీవల వెలుగులోకి తెచ్చింది. దీనిపై ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఐదుగురుతో కూడిన బృందం విచారణ చేపట్టింది. శాంతి హాస్పిటల్‌కు వెళ్లి ఆరా తీశారు. అలాగే పక్కన ఉన్న మెడికల్ షాప్ యాజమాన్యంతో మాట్లాడి వివరాలు సేకరించారు. అలాగే కోనపాపపేట గ్రామానికి వెళ్ళి మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులను విచారించారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదికను అందిస్తామని తెలిపారు. ఇదిలావుంటే బాలుడికి వైద్యం అందించిన ఆసుపత్రి వద్ద బోర్డులు తొలగించేశారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని జనసేన పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయాన్ని, ప్రభుత్వాసుపత్రిని ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావుతో మాట్లాడుతూ ప్రజలకు తాగునీరుకు ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన నీరు అందించాలని, శానిటేషన్ మెరుగుపరచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాతను ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, శానిటేషన్‌పై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గం మార్చేందుకు అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిహెచ్ సతీష్, ఎస్.కృష్ణార్జునరావు, ఎస్.సురేష్, డి.చిన్నబాబు, ప్రభాకర్ రావు, రంగబాబు, శ్రీనివాస్, శివశంకర్, లాజర్ బాబు, రమ్యజ్యోతి, కె.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సుబ్బరాజుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ముమ్మిడివరం నియోజకవర్గ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు ఘనంగా సత్కారం జరిగిది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను ఎంపిపి రాయుడు సునీత ఆధ్వర్యంలో శాలువా, పూమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి సునీత మాట్లాడుతూ ఎంఎల్ఎ సుబ్బరాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, టిడిపి నాయకులు ఉంగరాల బూరిబాబు, మందాల గంగ సూర్యనారాయణ, రాయుడు గంగాధర్, టేకుమూడి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, కట్టా త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.


'దాట్ల'కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

ముమ్మిడివరం : అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నియోజక వర్గ సమన్వయ కమిటీ కోరింది.స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం నాగిడి నాగేశ్వరరావు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ప్రతిపాదించి, 26వ తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రజాదరణ తో నియోజకవర్గ, జిల్లా మరియు జోన్ 2 పరిధిలోను అత్యధిక మెజార్టీ సాధించిన, సీనియర్ నాయకుడైన సుబ్బరాజుకు చంద్రబాబు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమార్, అర్థాని శ్రీనివాసరావు, పిల్లి నాగరాజు, చిక్కాల అంజి బాబు, కుంచనపల్లి నారాయణ పాల్గొన్నారు.

టిడిపి మహిళా కార్యకర్తలకు సన్మానం

ఆలమూరు : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మహిళా కార్యకర్తలకు సోమవారం పార్టీ శ్రేణులు ఘన సన్మానం నిర్వహించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు సమకూర్చిన చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ సొసైటీ ఛైర్మన్లు వంటిపల్లి వెంకట సతీష్ కుమార్, వైట్ల సత్యనారాయణమూర్తి, మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు టిడిపి నేతలు ఈదల రాంబాబు, కట్టా రాజు, కడియాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అప్పనపల్లిలో ఎన్‌డిఎ విజయోత్సవ వేడుకలు



పేదలకు దుప్పట్లు, నిత్యావసర సరుకుల పంపిణీ

మామిడికుదురు : కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి విజయం సాధించి నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఎన్డీఏ కూటమి నేతలు అప్పనపల్లిలో ఆదివారం రాత్రి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు జనసేన నేత తులా బ్రహ్మాజీ ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు నల్లా పవన్ కేక్ కట్ చేసి, అరుంధతి పేటకు చెందిన పేదలకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మెండా ఆదినారాయణ, కంకిపాటి నరసింహారావు, పెదపట్నంలంక సర్పంచి సుందర నీడి రాజేష్ కుమార్,బి.దొడ్డవరం ఎంపిటిసి వాసంశెట్టి వెంకటరమణ, నుదురు మాటి సత్య మాణిక్యం, అప్పనపల్లి ఉప సర్పంచ్ మేడేపల్లి చిన్న సత్యనారాయణ, బొలిశెట్టి శివ, పాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

అవిడి నుంచి వాడపల్లికి పాదయాత్ర

కొత్తపేట : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు విజయం సాధించడంతో సోమవారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అవిడి గ్రామం నుంచి ఆ గ్రామ టిడిపి నాయకులు పాదయాత్ర చేశారు. పాదయాత్రగా బయలు దేరిన గ్రామ పార్టీ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ, రెడ్డి తాతాజీ, అయిరెడ్డి రామారావు తదితర నాయకులకు మండల పార్టీ అధ్యక్షులు కొత్తపేట ఉప సర్పంచ్ కంఠం శెట్టి శ్రీనివాస్ అవిడి గ్రామ శాఖ ఇన్చార్జ్ విల్ల మారుతి ప్రసాద్ పూలదండలతో సత్కరించి పాదయాత్రను ప్రారంభించారు. కొత్తపేట రావులపాలెం మీదగా వాడపల్లి ఆలయానికి పాదయాత్ర కొనసాగింది. వాడపల్లి వెంకన్న ఆలయ మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు స్వాగతం పలికి తీర్థ ప్రసాదం అందజేశారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

కూటమి గెలుపునకు దళితుల కృషి

నిడదవోలు : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు దళితులు కృషి చేశారని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఎంఎల్ఎ కందుల దుర్గేష్‌ను దళిత నాయకులు చెట్టే రాజు కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. దుర్గేష్‌తో కేక్ కటింగ్ చేయించారు. ఈ రాజు మాట్లాడారు. నిడదవోలు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో అరాచక పాలనకి చరమగీతం పాడిన ఐదు కోట్ల మంది ఆంధ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రుల కల సహకారం చేసే దిశగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేయాలన్నారు. జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దుర్గేష్‌కి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎఫ్ ఖండవల్లి శ్రీకాంత్, కోడి సుజ్ఞాన్‌కుమార్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి-ముమ్మిడివరం



పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

టిడిపి యువ నాయకుడు, మాజీ కౌన్సిలర్ మరియు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి నాగరాజు పుట్టినరోజు వేడుకలు నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దోమ్మేటి రమణ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 9న నాగరాజు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను నాగరాజు కట్ చేసి అభిమానులకు పంచారు. రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ ఇంటిదగ్గర జరిగిన నాగరాజు పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గోపి, మిమ్మితి చిరంజీవి, చిక్కాల అంజిబాబు, దంగేటి శ్రీను, మట్టపర్తి రమణ, గుత్తుల తులసిరామ్, చప్పిడి దుర్గాప్రసాద్, కాశి లాజర్, రామ్ కిషోర్, తొత్తర మోడీ జ్యోతి బాబు, చెల్లూరి శ్యామ్, తోలేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'నాదెండ్ల'ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-మామిడికుదురు



తెనాలి ఎంఎల్ఎ మనోహర్‌కు సత్కారం

తెనాలి ఎంఎల్ఎ నాదెండ్ల మనోహర్‌ను మామిడికుదురు మండల జనసేన నాయకులు తెనాలి పార్టీ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు పి.గన్నవరం నియోజకవర్గం అధ్యక్షులు అడబాల రామ సత్యనారాయణ, జనసేన సీనియర్ నాయకులు విళ్ళ సుబ్బారావు, కంకిపాటి నరసింహారావు, తదితరులు మనోహర్ ను శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటం, జ్ఞాపికగా అందజేశారు.

'బండారు'కు మంత్రి పదవి ఇవ్వాలి

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గంలోనే కాకుండా కోనసీమ వాసుల మన్ననలు పొందిన కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు కి మంత్రి పదవి ఇవ్వాలని పలువురు టిడిపి నాయకులు పార్టీ చంద్రబాబును కోరారు. సోమవారం రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి బీర ఇస్సాక్, జిల్లా సాధికారిక టిడిపి గౌడ అధ్యక్షులు మిద్దె ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యుడు కముజు గంగాధర్, సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి తదితరులు మాట్లాడుతూ వివాద రహితుడుగా సున్నిత మనస్కుడు అయినా సత్యానందరావు అందరివాడిగా పేరుగాంచారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ సాధించారు. ప్రత్యర్థులను సైతం గౌరవిస్తూ అభివద్ధి ధ్యేయంగా పనిచేసే సత్యానందరావు సంక్షేమ పథకాలు అందించడంలో ఎన్నడూ ఎవరి పట్ల వివక్ష చూపలేదన్నారు. బండారు కు మంత్రి పదవి లభిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అందరూ భావిస్తున్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాం పిహెచ్‌సి పరిధిలోని ఎస్.యానాం, గోపవరం, సరిపల్లి,చల్లపల్లి గ్రామాల్లోని 40 మంది గర్భిణులకు సోమవారం పౌష్టికాహారం కిట్లు అందజేశారు. పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా మిత్రా హోలీ స్టిక్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలోని వేదాంత కెయిర్న్ సహకారంతో ఈ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.లోవసుధ, పిహెచ్‌సి సిబ్బంది మాణిక్యం, విజయ కుమారి, రాధాకష్ణ, జి.జయశ్రీ, శిరోమణి, పుష్ప కోఆర్డినేటర్ బీర బాలరాజు, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

Notice

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT GUNTUR

C.C No.255/2023

Between

Vuyyuru Veera Reddy & Another .... Complainants

And

Home tree Constructions Pvt Ltd,Rep.by its MD, & Others........Opposite Parties

To,

Opp.No-3: Sainedi Srikanth, S/o. Venkateswara Rao,R/o.Door No.3-16-195, Venkat Nagar, Kakinada (Urban), East Godavari Dist.,A.P.

పై నెంబరు C.C లో 3వ ఆపోజిట్ పార్టీ అయిన మీకు గౌరవ డిస్ట్రిక్ట్ కమీషన్ వారి ద్వారా కేసు తాలుకు నోటీసులు పంపిననూ మీరు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయుటకు ది:21-06-2024 వ తేదీకి వాయిదా వేసినారు .ది.21-06-2024వ తేదీన ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన జిల్లా కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై నెంబరు C.C. ని మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీయుత గౌరవ జిల్లా కన్స్యూమర్ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:21-06-2024

వుయ్యూరు బాపిరెడ్డి,
ఈమని అశోక్ రెడ్డి,
కంప్లైనెంట్ తరపు అడ్వకేట్స్,
మంగళగిరి-522503,
గుంటూరు జిల్లా.

IN THE COURT OF THE HON'BLE MACT CUM III ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT AT :: LB NAGAR

O.P.No. 55 of 2024

Between:

Kurra Hema Varalakshmi ... Petitioner

AND

Kankanala Sundaraju & 2 others ... Respondents

NOTICE

To,

R3)Emran SK S/o. Rahim.

Aged about 34 years. occ: Driver of vehicle R/o.17-5-28/4D, Railway Quarter Suryanarayapuram, Kakinada, East Godavari District., A.P.. Pin 533001.

Please take notice that the above named petitioner has filed the above OP case against you for grant of compensation on account of injuries sustained to petitioner in a motor vehicle accident. That the above case is posted on **5-7-2024** at about **10.30** A.M. for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

// BY ORDER OF THE COURT//

B.SOMAIAH
Advocate.
Office at 4-9-530
Raja Rajeswari colony,
Hayathnagar, R.R.District.

IN THE COURT OF THE HON'BLE MACT CUM III ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT AT LB NAGAR

O.P. No. 45 of 2024

Between:

Kurra Venkataramana & others ... Petitioners

AND

Kankanala Sundaraju & 2 others ... Respondents

NOTICE

To,

R3) Emran SK S/o.Rahim, Aged about 34 years, occ: Driver of Vehicle R/o.17-5-28/4D, Railway Quarter Suryanarayapuram, Kakinada, East Godavari District., A.P. - Pin 533001.

Please take notice that the above named petitioner has filed the above OP case against you for grant of compensation on account of death of Kurra Sruthi who died in a motor vehicle accident. That the above case is posted on **5-7-2024** at about **10.30** A.M. for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

// BY ORDER OF THE COURT//

B.SOMAIAH
Advocate.
Office at 4-9-530,
Raja Rajeswari colony,
Hayathnagar, R.R.District.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA

A.S.No. 212 / 2014

Between:

Pentapati Satyanarayana ...Appellant

and

Nunna Pattenna (died) & others ...Respondents

To: Respondent:

R5: Remmalla Nagalakshmi Annapurna, D/o. Peesapati Venkata Rama Sarma, Ramaraopet, Peddapuram

పై నెంబరు అప్పీలులో 5వ రెస్పాండెంట్ అయిన మీకు అప్పీలు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**24-06-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పి.రామకృష్ణ
ఎం.చైతన్యకుమార్
అడ్వకేట్స్, మెహర్ భవన్, రామారావుపేట
కాకినాడ, సెల్: 9440178750

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S.1037/2022

Between:

Bommana Vijaya lakshmi, Wife of Pydikumar, Hindu, Aged 64 Yrs, Jayakrishnapuram, Rajahmahendravaram ...Plaintiff

And

Marapati Sandeep, S/o.Mahesh, Hindu, Aged 43 Yrs, D.No.67-2-10, Saibaba temple Street, Ashok nagar, Kakinada. ...Defendant

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపిన మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.20-6-2024 సం॥రం తేదీ ఉదయం 10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గానిపై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.శ్రీనివాసరావు

రాజమండ్రి అడ్వకేట్,
9-6-2024 రాజమండ్రి.

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, డోరునెం.30-3-9, కాపురస్తులు **ఆకుల లక్ష్మిప్రసన్న, W/o.ఆకుల సత్యప్రసాద్** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తూర్పు గోదావరి జిల్లా, బొమ్మూరు, జెఎల్‌బి నగర్, డోరునెం. 202-8-219 కాపురస్తులు **కొప్పిశెట్టి వరలక్ష్మి** మరియు పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం, గ్రామకాపురస్తులు ఇళ్ళ అనంతలక్ష్మి గార్లకి చెందిన ఆస్తి దస్తావేజులు నెం.1. **446/1945 తేది.23-2-1945** SRO **రాజమండ్రి. 2. 1833/1948 తేది.12-5-1948** SRO **రాజమండ్రి. 3. 3374/ 1955 తేది. 8-8-1955** SRO **రాజమండ్రి. 4. 3428/ 1945** SRO **రాజమండ్రి. 5. 250/2020** SRO కడియం నెంబరు గల దస్తావేజులు ఆస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు నిశ్చయించి కొనియున్నారు. కావున పైన తెలిపిన దస్తావేజులు గల ఆస్తిపై ఎవరికైన బ్యాంకులోనులు మరియు కోర్టు కేసులు, తనఖాలు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్‌కి 7 రోజులలో తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము. గడువు తేది తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయవు మరియు నా క్లయింటు నిర్వేది నిష్పేచి ఆస్తి అని కొనుగోలు చేయుదురు.

పడాల వీరవెంకటనాగరాజు
అడ్వకేటు, డో.నెం.73-20-2/8,
మీనాక్షి హైట్స్ అపార్ట్మెంట్,
వెంకటేశ్వరస్వామి గుడి ప్రక్కన,
రాజమండ్రి ఎ.వి.అప్పారావు రోడ్డు, రాజమండ్రి.
10-6-2024 సెల్ : 98480 92962

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA

I.A. 547/2023; I.A. 548/2023 & I.A. 549/2023

O.S. 288/2020

Between:

DATLA SUGUNA DEVI ...Plaintiff

and

KEERTI VEKATESWARA RAO & OTHERS ...Defendants

3rd Respondent :

R_3 : Keerti Sai Rajesh, S/o. (Late) Venkateswara Rao, Hindu, Aged 29 Years, R/o. 48-8-15, Revenue Street, Jagannaickpur, Kakinada.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన కీర్తి సాయి రాజేష్ అను మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 21-06-2024వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కట్టా వేణు, అడ్వకేట్
దంటువారి వీధి, కాకినాడ.
కాకినాడ ది.10-6-2024 సెల్: 98495 48272